WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్థాయి రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 16 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## ప్రభావిత గ్రామాల్లో

# తీవ్ర నష్టం



- అడవుల విపత్తుకు స్ట్రెయిట్ లైన్ విండ్స్ స్టార్మే కారణం
- ప్రాథమికంగా నిర్ధారించిన అటవీ శాఖ
- తాడ్వాయి అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో నేలకూలిన చెట్లు
- 1984లో ఇక్కడ ఇదే తరహా విపత్తు
- అప్పుడు పస్రాలోని లవ్వాల ప్రాంతంలో ఉపద్రవం



సమాంతర ఉధృత గాలుల(స్ట్రెయిట్ లైన్ విండ్స్ స్టార్మ్) వల్లే ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలినట్లు అటవీ శాఖ ప్రాథమికంగా నిర్ధారించింది. గాలి పీడ నం తీవ్రంగా ఉన్నప్పుడు దాని మార్గంలో ఏదైనా అడ్డుగా వస్తే కూల్చేస్తుంది. ఇదే రకమైన విపత్తు ఇక్కడ జరిగినట్లు ఫారెస్టు శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. ఈ డౌన్ బరస్ట్ చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. 1984లో పస్రాలోని లవ్వాల అటవీ ప్రాంతంలో ఇదే తరహాలో ఉపద్రవం వచ్చిందని పేర్కొంటున్నారు.

# గుండెపోటుతో బిజెపి యువ నాయకుడు మృతి



భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన మంథని రాజేందర్ గుండెపోటుతో మరణించారు. ఆయన హఠాత్ మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మంథని రాజేందర్ బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీని బలోపేతం చేయడంలో ముందు వరుసలో ఉంటూ మండలంలో బిజెపి పార్టీ మండల కార్యదర్శిగా నియమితులై గత ఎన్నికల్లో పార్టీ కోసం ఎంతో కష్టపడి పార్టీ అధిష్టానంలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. విద్యార్థి దశ నుండి బిజెపి పార్టీ వరకు ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు పొందారు. మంథని రాజేందర్ హఠాత్ మరణం మండల వాసులని కలసి వేసింది దీంతో బిజెపి పార్టీకి తీరనిలోటని బిజెపి నాయకులు వాపోయారు.

# ప్రభావిత గ్రామాల్లో తీవ్ర నష్టం

వరంగల్

సమాంతర ఉధృత గాలుల(స్ట్రైయిట్ లైన్ విండ్స్ స్టార్మ్) వల్లే ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలినట్లు అటవీ శాఖ ప్రాథమికంగా నిర్ధారించింది. గాలి పీడ నం తీవ్రంగా ఉన్నప్పుడు దాని మార్గంలో ఏదైనా అడ్డుగా వస్తే కూల్చేస్తుంది. ఇదే రకమైన విపత్తు ఇక్కడ జరిగినట్లు ఫారెస్టు శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. ఈ డౌన్ బరస్ట్ చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. 1984లో పస్రాలోని లవ్వాల అటవీ ప్రాంతంలో ఇదే తరహాలో ఉపద్రవం వచ్చిందని పేర్కొంటున్నారు.

మేడారం-తాడ్వాయి రోడ్డులో కొండేటి వాగు నుంచి కొండపర్తి వరకు ఆగస్టు 31న సాయంత్రం 5 నుంచి 7గంటల వరకు దట్టమైన మేఘాలతో, గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీచిన సమాంతర ఉధృత గాలుల(స్ట్రైయిట్ లైన్ విండ్స్ స్టార్మ్) వల్ల 500 ఎకరాల విస్తీర్ణంలోని అటవీ సంపద పూర్తి గా దెబ్బతిన్నది. దాదాపు 60 వేలకుపైగా దట్టమైన చెట్లు కూలిపోయాయి. తకువ లోతులో ఉండి విస్తరించే లక్షణం ఉన్న వందేండ్ల వృక్షాలు కొమ్మల వల్ల ఉధృతి, గాలి, వాన నీటి బరువుకు ఊగి కూకటి వేళ్లతో సహా నేల కొరిగాయి. చిన్నగా, సన్నగా ఉన్న చెట్లు సగానికి విరిగి తెగి పడ్డాయి.

ఈ ప్రాంతంలో అంతా ఇసుక నేలలే కావడం, 4 అడుగుల కింది నేలలో రాతి గుండ్లు ఉండడం వల్ల చెట్ల వేరు వ్యవస్థ లోపలికి కాకుండా సమాంతరంగా వ్యాపించి ఉన్నది. అంకుశంగా ఉండాల్సిన తల్లి వేరు కొద్ది దూరం వరకే ఉండడంతో పెద్ద చెట్లు కూలిపోయాయి. సమాంతర ఉధృత గాలుల తరహా ఉపద్రవం మన రాష్ట్రంలోనూ గతంలో వచ్చినట్లు అటవీ శాఖ రిటైర్డ్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 10 అటవీ బృందాలు పడిపోయిన చెట్లను లెకిస్తూ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. అటవీ శాఖ సిబ్బంది నిరంతరం గస్తీ తిరుగుతూ దెబ్బతిన్న అటవీ ప్రాంతాన్ని సంరక్షించే ప్రక్రియను మొదలుపెట్టారు.

ఇలాంటి సంరక్షణ చర్యలు కచ్చితంగా కొనసాగిస్తే ఐదారేండ్లలో అటవీ ప్రాంతం తిరిగి పునరుజ్జీవమయ్యే అవకాశం ఉంటుంది. విశాలమైన అటవీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ వాతావరణ పరిశీలన కేంద్రం ఉంటే ఏం జరిగిందనేది కచ్చితంగా తెలిసేదని చెబుతున్నారు.

తాడ్వాయి అటవీ ప్రాంతంలో వాతావరణ పరంగా జరిగిన ఉపద్రవం ఏమిటనే నివేదికలు, సమాచారం కావాలని ములుగు జిల్లా అటవీ అధికారి హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ వాతావరణ కేంద్రానికి లేఖ రాశారు. ఆ ప్రాంతంలో వర్షపాత నమోదు కేంద్రమే ఉన్నదని, ఇతర సమగ్రమైన నివేదికలు వచ్చే పరిశీలన కేంద్రం లేదని అక్కడి నుంచి



జవాబు వచ్చింది. వాతావరణ నివేదికలు లేకపోవడంతో తాడ్వాయి అటవీ ప్రాంతంలో జరిగిన ఉపద్రవంపై అటవీ శాఖ త్వరగా తుది నిర్ధారణకు రాలేకపోతున్నది.

**అడవి ఊరును కాపాడింది**

ఇలాంటి ప్రకృతి వైపరీత్యం ఈ ప్రాంతానికి కొత్త అయినా దేశంలో ఎన్నో ప్రాంతాల్లో వస్తున్నది. తుఫాన్ రూపాల్లో ఉపద్రవాలు వచ్చి అడవులు ధ్వంసమవుతున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం పస్రాలోని లవ్వాల అటవీ ప్రాంతంలో ఇలాంటి నష్టం వాటిల్లింది. ఇప్పుడు స్ట్రైయిట్ లైన్ విండ్స్ వచ్చిన ప్రాంతం చుట్టూ కామారం, ఊరట్టం, మేడారం, కొండపర్తి గ్రామాలు ఉన్నాయి. అడవి కారణంగానే అంత పెద్ద ఉపద్రవం వచ్చినా గ్రామాలు ఉండగలిగాయి. అడవి తాను ధ్వంసమై ఆ గ్రామాలను కాపాడింది. ఈ ప్రక్రియే అడవులు మానవాళికి చేసే మేలు. ఇది అనూహ్యమైన వాతావరణ మార్పుల వల్ల జరిగిన ప్రకృతి వైపరీత్యం. కేంద్ర ప్రభుత్వం ఏటూరునాగారంలో వాతావరణ పరిశీలన కేంద్రం(అబ్జర్వేటరీ) ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు చేపట్టవచ్చు.

**గ్రామాల్లో తీవ్ర నష్టం**

తాడ్వాయి అడవుల్లో వచ్చిన ఉపద్రవంతో కొండపర్తి గ్రామం బాగా దెబ్బతిన్నది. కామారం, ఊరట్టం, మేడారం గ్రామాలు దీని ప్రభావానికి గురయ్యాయి. తీవ్రమైన గాలితో వచ్చిన విపత్తు కారణంగా ఇండ్ల పైకప్పులు లేచి కిలోమీటర్ల దూరంలో పడిపోయాయి. వరదల నష్టంతో ఇండ్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లే తమకూ పరిహారం ఇవ్వాలని కొండపర్తి వాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇండ్లు కోల్పోవడంతో తమ పరిస్థితి దయనీయంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా సాయం చేయాలని కోరుతున్నారు. విపత్తుతో పశువులను కోల్పోయామని, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అరెకపూడి గాంధీ నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసం వద్ద ఆదివారం ఉదయం భారీగా పోలీసులు మోహరించారు. దాదాపు 200 మంది పోలీసులు ఆయన నివాసం వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు భారీగా.. ఎమ్మెల్యే గాంధీ నివాసానికి తరలి వచ్చే అవకాశముందని ముందస్తు సమాచారం మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు చేపట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు కొనసాగుతున్నాయి. ఆ క్రమంలో శుక్రవారం కొండాపూర్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ఎమ్మెల్యే గాంధీ అనుచరులు ప్రయత్నించారు. అ క్రమంలో వారి ప్రయత్నాలను పోలీసులు నిలువరించారు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... కౌశిక్ రెడ్డి నివాసం కిటికి అద్దాలను



ధ్వంసం చేశారు. అలాగే ఎమ్మెల్యే గాంధీ సైతం కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన్ని సైతం పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం గాంధీతోపాటు అనుచరులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటీవల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరెకపూడి గాంధీ ఎంపికయ్యారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు కేటాయించాల్సిన ఆ పదవిని అరెకపూడి గాంధీకి ఎలా ఇస్తారంటూ బీఆర్ఎస్ నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి ప్రశ్నిస్తున్నారు. అలాంటి వేళ అరెకపూడి గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలు ఆరోపణలు గుప్పించారు. దీంతో ఈ ఇరువురు ఎమ్మెల్యేల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకున్నారు. ఇక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటుం దంటూ కౌశిక్ రెడ్డి.. తన ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ప్రస్తావించారు. అందుకు కౌశిక్ రెడ్డిని హుజూరాబాద్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. అదీకాక పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత.. ఆ పార్టీ ప్రతిపక్షానికే పరిమితమైందని గుర్తు చేశారు.

# గణనాథుని పూజలో పాల్గొన్న దాసారపు సదానందం



**టేకుమట్ల సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని గర్మిళ్లపెల్లిగ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘంఆధ్వర్యంలో అంగరంగవైభవంగా ఏర్పాటుచేసిన గణపతిని టేకుమట్ల మండలకాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి దాసారపు సదానందంవిజయ దంపతులు దర్శించుకునిప్రత్యేక పూజలుచేశారు. అలాగేయువజనసంఘంఅధ్యక్షులు దాసారపువెంకటేష్ దంపతులుమరియుకుటుంబసభ్యులతోప్రత్యేకపూజలుచేసివిజయాన్నివి జ్ఞానాన్ని వినాయకుడు ప్రజలందరికీ ప్రసాదించాలని ఎల్లప్పుడూప్రజలనుచల్లగాచూడాలనిఆవిఘ్నేశ్వరున్నివేడుకుంటేకోరిన కోరికలుతీరుతాయనివారుఅన్నారు. ఈకార్యక్రమంలోయువజనసంఘం మాజీఅధ్యక్షులు దాసారపుసుమన్, రాకేష్, వర్ధన్, కోయడ సురేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నియోజకవర్గ కన్వీనర్ కోమరాజు జగదీష్**



**గార్ల, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి) :** గార్ల... ప్రస్తుతానికి పట్టణ కేంద్రంఅమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం , తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించ టానికీ ఒక కమిటీ ఏర్పాటు చేయాలి , అమర వీరుల కుటుంబాలన్నింటిని ఆదుకోవాలి , తెలంగాణ ఉద్యమ కారుల అందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి ,రూ,5 వేల పెన్షన్ , ఉచిత ఆరోగ్య కార్డు , బస్ పాస్ లు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , ప్రతి ఉద్యమ కారునికి వర్తింప చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జడ సత్యనారాయణ, భూక్యా నాగేశ్వరావు, గుగులోత్ సక్రు, వజ్రం నాగేశ్వరరావు, ఉద్యమకారులు ఎస్.కె జానీ, సిహెచ్ వెంకట్, పిల్లలమర్రి వీరస్వామి, రాజశేఖర్,బి శీను,మల్లి బాబు, గణేష్,రుక్మారావు,నాగ చారి, సునీత శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు .

# మంద తిరుపతమ్మ - బాలయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

**కేసముద్రం ,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ గణేష ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంద తిరుపతమ్మ - బాలయ్యల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారులు కోడలు మంద బుచ్చి రాములు - సారమ్మ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మంద బుచ్చి రాములు మాట్లాడుతూ శివ పార్వతుల కుమారుడు వినాయకుడిగా ప్రతి ఏటా ఎంతో ఘనంగా వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకుంటున్న గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం,అలాగే మా మాత పితృదేవతలు అయినా మంద తిరుపతమ్మ బాలయ్యల జ్ఞాపకార్థం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు




మంద వినయ్ కుమార్, విక్రమ్,కూతురు విజిత మరియు మంద శ్రీనివాస్,శ్రీ గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు,యువత అనిల్ కుమార్,హరీష్,అఖిల్,తరుణ్,నితిన్,భరత్,విగ్నేష్,సిద్దు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# దళిత స్త్రీల పైన ఇంకెన్నాళ్లు ఈ అవమాన దాడులు

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:** దళిత స్త్రీల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్ డిమాండ్ చేశారు. కర్నూల్ జిల్లాలో చంటి సినిమా తరహా సంఘటన పెద్ద కడపుర మండలం కల్లుకుంటకు చెందిన దళిత యువకుడు బీసీ అమ్మాయిని ప్రేమించి పెండ్లి చేసుకోవడం జరిగింది .కుటుంబంతో సహా గ్రామాన్ని విడిచి వేరే గ్రామంలో బ్రతుకుతున్నారు. ఇటీవల అబ్బాయి తల్లి స్వగ్రామంలోకి రావడం చూసిన అమ్మాయి కుటుంబ సభ్యులు బంధువులు కలసి ఆమెను చెట్టుకు కట్టి మతిస్థిమితం లేని వ్యక్తితో పెళ్లి జరిపించుటకు ప్రయత్నిస్తూ తల్లిని చిత్రహింసలకు గురిచేశారు. విచక్షణ రహితంగా చెట్టుకు కట్టేసి కొట్టారు. తల్లి ప్రాణాలతో పోరాడుతుండగా స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వచ్చి ఆమెను విడిపివ్వడం జరిగింది. ఇటువంటివి భారతదేశ వ్యాప్తంగా రోజుకు ఒక ప్రాంతంలో దాడులు దౌర్జన్యాలు హత్యలు కుల బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకొని వారి పైన



చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకొని వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇకనైనా దళితులపైన దాడులు జరగకుండా ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



---

# వర్షాలకు ఇండ్లు ధ్వంసమైన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ...

**-మొత్తం 250 కుటుంబాలకు అండగా నిలిచిన "ఇట్స్ చారిటీ టైమ్స్" స్వచ్ఛంద సంస్థ....**

**-మానవత దృక్పథంతో సహాయ సహకారాలు అందించిన మార్కెట్ యాడ్ సిబ్బంది....**

**-దాతలు పెద్దలు వరద బాధితులకు ఆదుకోవాలి...**

**-ఇల్లందు మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ కుమార్...**

**బయ్యారం,సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన బయ్యారం మండల పరిధిలో పెత్తళ్ల గడ్డ, ఉప్పలపాడు, కోడిపుంజుల తండా, గౌరారం, వినోద్ నగరం, బాలాజీ పేట, గంధంపల్లి, నామాలపాడు, ధర్మపురం తదితర గ్రామాల్లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు ధ్వంసం అయ్యాయాని "ఇట్స్ చారిటీ టైమ్స్" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు – ఇల్లందు మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ కుమార్ తెలుసుకొని మండల పరిధిలో 25 కుటుంబాలకు నిత్యవసర వస్తువులైన బియ్యం, పప్పు,నూనె, ఉప్పు, చక్కెర, కారం,బ్రెడ్, అరటి పండ్లు బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఇల్లందు మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత వారం క్రితం వచ్చిన భారీ వర్షాలకు వరదలకు తీవ్ర నష్టం జరిగిందని మానవత దృక్పథంతో ఆలోచించి సిబ్బంది సహాయ సహకారాలతో



ఖమ్మంలో 200 మంది వరద బాధితుల కుటుంబాలకు "ఇట్స్ చారిటీ టైమ్స్" స్వచ్ఛంద సంస్థ ద్వారా మా మార్కెట్ యార్డ్ సిబ్బందితో కలిసి నిత్యవసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశామని అలాగే బయ్యారం మండలంలో కూడా 25 కుటుంబాలకు అత్యవసర వస్తువులు అందించామని, ఈ నిత్యవసర వస్తువులను అందించడానికి సహకరించిన ఇల్లందు మార్కెట్ యార్డ్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాసరావు,సెక్యూరిటీ గార్డులు రంజిత్, రవి, శ్రీనివాసరావు, సదా, రమేష్, మునీర్ , విజయ, మదు, చందర్,కార్తీక్,లక్ష్మి,లక్ష్మయ్య, మోహనరావు, హరికృష్ణ తదితరులు పాల్గోన్నారు...

# ప్రారంభానికి ముందే ధ్వంసం అయిన జాతీయ రహదారి





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
ప్రారంభానికి ముందే ధ్వంసం అయిన జాతీయ రహదారి రోడ్డు. సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు వేస్తున్న రోడ్డు ప్రారంభానికి ముందే ధ్వంసమై ప్రయాణికుల ప్రాణాల మీదికి తెచ్చే పరిస్తితి ఏర్పడుతుందని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా వేస్తున్న రహదారి ప్రారంభానికి ముందే ధ్వంసం కావడం హాస్యాస్పదంగా ఉందని అధికారుల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని అన్నారు. అలాగే కరీంనగర్ హనుమకొండ జాతీయ రహదారికి సంబంధించి మట్టిని భారీ యంత్రాలలో ముల్కనూర్ నుండి ఈ రోడ్డుపై తరలిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఈ యంత్రాలు నడిపే డ్రైవర్లు మితిమీరిన వేగంతో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ వారికి ఎలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించకపోవడం వల్ల ఓవర్ లోడ్ తో మట్టిని తీసుకపోవడం వల్ల అట్టి మట్టి రోడ్డుపై పడి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. అట్టి మట్టిని తీసుకపోవడానికి. పరిమితికి మించి మట్టిని తీసుకపోవడం దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు గతంలో ప్రమాదాలు జరిగిన వీటిపై అధికారులు చూచి చూడనట్టు విహరిస్తున్నారు .తక్షణము ఇలాంటి వాహనాలపై ఆర్టీవో అధికారులు, పోలీస్, అదేవిధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గతంలోని విజ్ఞప్తి చేసిన ఎలాంటి పట్టింపు లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి అట్టి వాహనాలను అడ్డుకుంటామని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హెచ్చరించారు.

# సిఐటియు అధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి ఘనంగా నివాళులు



**గార్ల, సెప్టెంబరు15(ప్రజా జ్యోతి) :**
సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం ఘనంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏచూరి మరణం బడుగు, బలహీన,అణగారిన వర్గాలకు ముఖ్యంగా కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు.ఏచూరి ఆశయసాధనకొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.నాగేశ్వరరావు,ప్రవీణ్, కోటయ్య,రాంబాబు తదితరులు ఉన్నారు.

# విఘ్నేశ్వరుడికి కుంకుమ పూజ. ప్రత్యేక అర్చనలు.

**-గల్లీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రాసదా వితరణ .**



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి)**
వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి రకరకాల నైవేద్యలతో స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు అదివారం రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని గల్లీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రాసదా వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. విఘ్నేశ్వరుడి సన్నిధిలో గల్లీ యూత్ సభ్యులు వారి వారి కుటుంబాలతో కుంకుమా పూజ నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం చేపట్టాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ), మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి బాబ్మియా పాల్గొని మాట్లాడుతూ.గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆ గణనాథున్ని కోరుతున్నామని అన్నారు. గణేశుడి నవరాత్రి ఉత్సవాలు యువకులు ఉత్సవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్లీ యూత్ సభ్యులు లక్ష్మీనారాయణ, సంతోష్ కుమార్, విజయ్ కుమార్ సతీష్ గౌడ్,అశోక్,ప్రశాంత్, ఎ.అనిల్,రఘు చారి, ప్రశాంత్, సంజయ్,రాజేష్,లక్ష్మణ్,నాగరాజుమహేందర్, నవీన్, ఉస్మాన్,యాకచారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథాశ్రమాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలోని కాపువాడలో శ్రీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా కమిటీ సభ్యులు పిల్లలందరితో సరస్వతి పూజ, మహిళలతో కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం దాతల సహాయ సహకారాలతో కమిటీ సభ్యులు అనదాశ్రమాలు న్యూ లైఫ్ సొసైటీ బాలబాలికల వసతి గృహం, డాన్ బాస్కో నవజీవన్ సొసైటీ, లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల, మల్లికాంబ మనోవికాస కేంద్రాలలో బియ్యం, పప్పులు మొదలైన నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు శెంకేశి శ్రీనివాసమూర్తి, శ్రీ రాఘవేంద్ర మెడికల్ ఏజెన్సీస్, శంభునిపేట, పోతు రజినికాంత్, శెంకేశి కిరణ్, శెంకేశి రంజిత్, శెంకేశి గణేష్, శెంకేశి వేణు, శేర్ల బుచ్చిబాబు, కేడల శశాంక్ మరియు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం

# ప్రశాంత వాతావరణంలో జరగాలి

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
గణేష్ నిమజ్జనం శోభాయాత్ర జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్త కుండా పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసుల సూచనలను పాటించాలని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే పోలీసు శాఖ 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని, గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని, ఎవరయినా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏదైనా సంఘటన జరిగితే నిర్వాహకులు వెంటనే స్థానిక పోలీసులకు, లేదా డయల్ 100 కు తెలియజేయాలని, అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని ప్రజలను ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

# 108లో మహిళ ప్రసవం

**-పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రజిత**

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**
108 ప్రభుత్వాహనంలో మహిళా ప్రసవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 వాహన వైద్యుల సమాచారం ప్రకారం మండలంలోని వంగర గ్రామంలో ఆదివారం వేకువ జామున వంగర గ్రామానికి చెందిన ముజ్జిక రజిత అనే నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. ఆమె సూచన మేరకు 108 సిబ్బంది 30 పడకల వంగర ఆసుపత్రిని వదిలి హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో రజిత కరీంనగర్ జిల్లా ఇప్పల్ నర్సింగాపూర్ వద్ద పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది రవి తెలిపారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మడికొండలో ఘనంగా గణపతి హెూమం...



**హన్మకొండ, సెప్టెంబర్15(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా మడికొండ నగరంలో మడికొండ మెట్టు రామన్న కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పైడిపాల రవికుమార్ మాట్లాడుతూ కాలనీ ఆధ్వర్యంలో గణేష్ డిని ప్రతిష్టించి నవరాత్రులు పూజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం గణపతి హెూమంతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ చంద్రమోహన్, డోలి సురేష్,మేకల మహేష్, సత్యనారాయణ, రాజు, గోవింద రామ్ రెడ్డి, రవికుమార్, కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఇంజినీర్ ల దినోత్సవం నాడు ఆర్‌బి ఈఈ ను సత్కరించిన లైన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ మురళి




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) :** ఆదివారం రోజున జాతీయ ఇంజినీర్ ల దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ ఆర్‌బి ఈఈ భీమ్లా ని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు మహబూబాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామ సహాయం వెంకట్ రెడ్డి, కార్యదర్శి అశోక్ రెడ్డి, పివి ప్రసాద్, బవిరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిని సన్మానించిన దుర్గారం గ్రామస్తులు

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన సిబ్బందిని కొత్తగూడ మండలం దుర్గారం గ్రామస్తులు ఆదివారం అనూహ్యంగా శాలువతో సన్మానం చేశారు.నర్సంపేట నుండి ముష్మి గ్రామానికి డ్యూటీ చేసే నర్సంపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన కండక్టర్ కొక్కుల శ్రీనివాస్, స్టాఫ్ నెంబర్ 653116 మరియు గీసుకొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ చాపర్తి శ్రీనివాస్, స్టాఫ్ నెంబర్ 652498 గార్లను కొత్తగూడ మండలం దుర్గారం గ్రామానికి చెందిన మట్టపల్లి రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, మహిళలు అనూహ్యంగా హారతి పట్టి, శాలువతో సన్మానం చేసి ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ సందర్భంగా వారు ముష్మి గ్రామానికి నిరంతరం బస్సును నడుపుతున్నందుకు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యాప్రమాణాల పెంపులో ప్రైవేటుపాఠశాలల పాత్ర కీలకం
## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. పేద బిడ్డలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు జారీ చేసే విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు విషయంలో ప్రైవేటు పాఠశాలలఉపాధ్యాయులకు సముచిత ప్రాధాన్యమిస్తామన్నారు.నిరుద్యోగ యువతకు ప్రైవేటు పాఠశాలలు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీనిచ్చారు.సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వినూత్నమైన విధానాలతో విద్యాబోధన సాగాలని, నూతన సాంకేతిక నైపుణ్యాలను పాఠశాలలు అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యారంగం పై ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి ఉందని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల మార్కులు, ర్యాంకులపై దృష్టి సారించకుండా వారిలో విద్యాపరంగా మేధో వికాసం, తెలివితేటలు గ్రహించాలన్నారు.ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ మాట్లాడుతూప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో 25 శాతం మందికి విద్యా హక్కు చట్టం కింద ఫీజు రీయంబర్స్ మెంట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో విద్యా పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకై ట్రస్మా కు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని కోరారు. అక్కడ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి వీలవుతుందన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, ఎంఈఓ రాము, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా, జిల్లా కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యదర్శి యాకాంతం గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే గ్రామ సర్పంచిగా సిద్ధం


**టేకుమట్లసెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామం సర్పంచ్ ఎలక్షన్లో జనరల్ రిజర్వేషన్ కావడంతో బిజెపిపార్టీ ఆదేశిస్తే తాను సర్పంచ్ గా పోటీ చేయనున్నట్లు బిజెపి యువ సీనియర్ నాయకులు గుర్రం నాగరాజుగౌడ్ తెలిపారు.ఆదివారం రోజున ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎలక్షన్లో పోటీ చేయడం కోసం ఇప్పటినుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు అంకుషాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తన వంతుగా ప్రజా ప్రతినిధులతో ఉన్న పరిచయాలతో పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు ప్రజలలో తనదైన ముద్ర వేసుకునేలా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సర్పంచ్ బరిలో పోటీకి సిద్ధంగా ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. అంకుషాపూర్ గ్రామం గత పది సంవత్సరాలలోఅభివృద్ధికి నోచుకోలేదని 2023 లో జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అని చెప్పుకొనిప్రజలను నమ్మించిమోసంచేసి గద్దెనెక్కిందని ఇచ్చిన హామీలను100 రోజుల్లో నెరవేరుస్తామన్నారు.కానీవారు గద్దెనెక్కి ఎనిమిదినెలలు గడుస్తున్నఎక్కడ వేసినగొంగడిఅక్కడే ఉన్నట్టుకాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. దేశ అభివృద్ధి చెందిందంటే అది కేవలంనరేంద్రమోడీ వల్లనేఅభివృద్ధి జరిగిందనిఆయన ఎద్దేవాచేశారు. అలాగే అంకుశాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాజకీయరంగప్రవేశం చేస్తున్నట్లుతెలిపారు. గ్రామపెద్దలు, యువకులు సాహసకారాలతో గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులదృష్టికి తీసుకెళ్లిసమస్యలను పరిష్కరించేదిశగా తన వంతుకృషి చేస్తానన్నారు.



# భారతీయ హిందూ సంప్రదాయ పరిరక్షణ కై ఘనంగా గణపతి నిమజ్జనం

### -అర్చక పురోహితులు దాస్యం రంగనాధ స్వామి పిలుపు

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట మండలంలో గురిజాలగ్రామంలో వివిధ గణపతి మండపాలు నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకొని నిమజ్జనానికి భక్తి శ్రద్ధలతో ముఖ్యంగా మహిళలు చిన్నారులు పిల్లలు ఆటా పాఠ మధ్య భరత్ డీజే కోలాటాలు, దాండియా నవ్వులతో ముత్తయుద్దువలు ఒకరినొకరు నుదిట కుంకుమ బొట్టు పెట్టుకొని ఆనందస్తాలమధ్య ఊరేగింపు నిమజ్జనం సాగింది, అందరూ కూడా మన భారతీయ సంప్రదాయం కట్టు బొట్టు ఆలయ దర్శనం హిందువుగా జీవించాలని అందరూ భక్తి విషయంలో సమానులే అని చెప్పి మంగళషాశానములు ఇచ్చి ముగించారు.

# వృద్ధులకు ఉచిత బీమా పథకం.

వెంకటాపురం సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం దేశవ్యాప్తంగా ఉన్న70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆదివారం భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి.విజయ్ కుమార్ వర్షం వ్యక్తం చేస్తూ దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం దేశంలో వెనుకబడిన ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు.ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెడుతున్న పథకాలు భారతదేశ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం ములుగు జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టంగా ఉందని కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే విధంగా పథకాలు రచించి ముందుకు సాగుతామని అన్నారు.వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల రూపాయల వరకు వర్తిస్తుందని అన్నారు. వృద్ధాప్య స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మట్టి.రమేష్,మండల నాయకులు రామెల్ల.రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోకిల.శ్రీను,మండల ఉపాధ్యక్షులు చిట్టెం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు వివో ఆర్థిక సహాయం

-మృతుల కుటుంబాలకు సేవ నిధి అందజేత

వర్ధన్నపేట సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):
వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి లో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన చెలకలపల్లి యాకయ్య, పసునూరి లక్ష్మీనారాయణ, కుటుంబాలకు శ్రీ మణికంఠ గ్రామైక్య సంఘం సామాజిక సేవ నిధి ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కరికి 5000 చొప్పున 10,000 విలువ గల చెక్కులను ఆదివారం డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య వివో ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు అయ్యుండి మణికంఠ గ్రామైక్య సంఘంలో సామాజిక సేవ నిధి క్రింద సంవత్సరానికి 100 రూ,, చెల్లించాలి. అలా సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యురాలి కుటుంబంలో భార్య, భర్త లలో ఎవరు మరణించిన అట్టి కుటుంబానికి ఒకరికి 5000 చొప్పున ఆర్థిక సహాయం వివో సామాజిక నిధి నుండి అందజేయడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో వివో అధ్యక్ష కార్యదర్శులు భవాని , యాకలక్ష్మి ఇతర ఓబి సభ్యులు సంధ్య, సునీత, నర్మదా, పూజ, ఆదర్శ సంఘాల అధ్యక్షుడు ఆగపాటి శ్వేత రాధిక ,రజిత తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

-విద్యార్థులచే కళా సంస్కృతిక కార్యక్రమ ప్రదర్శనలి

నర్సంపేట/ప్రజాజ్యోతి :
నర్సంపేట స్థానిక నర్సంపేట పద్మశాలి గార్డెన్స్ ఆవరణలో శ్రీ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలనుపురస్కరించుకునిఏర్పాటు చేసిన సాంస్కృతి క కార్యక్రమాలలో భాగంగా నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు, రుద్రఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సవ నిర్వహణ కమిటీ వారు,"మదర్స్ ల్యాండ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్" విద్యార్థిని విద్యార్థులచే క్లాసికల్ డాన్సులు, కొరియోగ్రాఫర్ చిరంజీవి,జానీమాస్టర్,ఆధ్వర్యంలో నిర్వహించారు, నర్సంపేట మిమిక్రీ కళాకారుడు బాబర్ చే మిమిక్రీ కళ ప్రదర్శన నిర్వహించారు, నాట్య ప్రదర్శనలో పాల్గొన్న 50 మంది విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ తో సత్కరించారు, అతిథిగా విచ్చేసిన మదర్స్ అండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ పాసికంటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు యోగా కరాటే కూచిపూడి భరతనాట్యం, సామాజిక నాటకాలు, నేర్పిస్తున్నామని తెలియజేశారు. నిర్వాహకులు కామని రవీందర్, ప్రధాన కార్యదర్శి పర్ష శ్రీధర్ ముఖ్య సలహాదారులు,కోడాటి గోపికృష్ణ,మార్త అశోక్,బొప్పరాతి సురేందర్,



వెంగళబిక్షపతి,అడ్డగట్లచంద్రమౌళి,కందగట్లరాజేందర్,వలసనత్యనారాయణ,వెంగళసదానందంకోడూరురవి,జంగంరవికుమార్,పద్మశాలి మహిళా సంఘంఅధ్యక్షురాలువెలుదండిస్వరూపప్రధానకార్యదర్శికోడాటిఅనిత,పర్ష సుమలత,కామనిజ్యోతి,అడ్డగట్లపద్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాలుడు మృతి.



వెంకటాపురం సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని నూగూరు గ్రామంలో ప్రభుత్వ ఎంపీపీ ఎస్ పాఠశాలలో చదువుతున్న ఇండ్ల.సుశాంత్ గత కొన్ని రోజులుగా మెదడు వాపు వ్యాధితో బాధపడుతూ హాస్పటల్లో వైద్యం పొందుతూ మరణించడం జరిగింది.ఈ సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చిడెం.సాయి ప్రకాష్ మాట్లాడుతూ..ఏజెన్సీ గ్రామాల్లో దోమల వలన ప్రజలు అనేక రకాల జబ్బులకు గురవుతున్న కారణంగా అందుకు తమవంతుగా సుశాంత్ చదువుకున్న పాఠశాల ఆవరణ,పరిసర ప్రాంతాల్లో చేయుత ఫౌండేషన్ తరపున బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది.ఆరోగ్య సూత్రాల్లో భాగంగా ప్రజలు ఎవరి మీద ఆధార పడకుండా ఎవరి పరిసరాలను వారు శుభ్రం చేసుకోని జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనపర్తి.సర్వేశ్వరరావు,ఇండ్ల.శ్రీనివాస్,కర్నం.విజయ్ యువత తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం



పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):
పర్వతగిరి మండల కేంద్రంలో శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

## బోర్ బావిని ప్రారంభించిన తుమ్మనపల్లి శ్రీనివాస్

-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆరెపల్లి గ్రామప్రజలు నాయకులు

గీసుకొండ,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):
మండలంలోని ఆరెపల్లి గ్రామములో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి యస్ డి యఫ్ కింద మంజూరు చేసిన లక్ష



అరవై వేల రూపాయల నిధులతో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బోర్ బావిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ కమలాకర్,హనుమాన్ గుడి చైర్మన్ అల్లూరి రాజారాంరెడ్డి,మిషన్భగీరథహెల్పర్శంకర్,శ్రీనివాస్,బాబురావు,రాజేందర్,సుమన్,రాజమల్లు,కెపి రాజు,తదితరులు పాల్గొన్నారు

## శాంతియుతంగా వినాయక నిమర్జన నిర్వహించుకోండి

-పోలీసుల సూచనలు పాటించాలి

-కాళేశ్వరం ఎస్సై చక్రపాణి



కాళేశ్వరం సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)

గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి అన్నారు. తొమ్మిది రోజులు నవరాత్రులను ఘనంగా నిర్వహించుకున్న మండపాల నిర్వాహకులు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని ర్వహించుకోవాలని అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఘనంగా నవరాత్రులు నిర్వహించుకున్న దేవుని దీవెనలు అందుకున్న నిర్వాహకులు అందరూ వారి వారి వాహనాల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వాహన పత్రాలు సరిగా ఉన్నాయా లేవా అని చూసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని నిర్వాహకులకు సూచించారు.

## గణేష్ ఉత్సవాల్లో డీ జే లు నిషేధం

-గూడూర్ సీఐ బాబురావు



గంగారం సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

గంగారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లోంగణేష్ ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు మరియు ప్రజలకు గణేష్ నిమజ్జనం దృశ్య శోభాయమాన యాత్ర నిర్వహించువారు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలము శోభాయమన యాత్రలో డీజే సౌండ్ బాక్సు లను ఉపయోగించరాదు. ఉపయోగించిన సౌండ్ బాక్సును సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును శోభాయమాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించవలెను విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెను శోభాయమన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు శోభాయ మన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము,ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము నిమర్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జన కార్యక్రమం చేయవలెను

# యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో గణేశునికి అన్న ప్రసాద వితరణ





రాయపర్తి మండలం సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :

స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని యువశక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో .శ్రీ గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా, గణనాధుని విగ్రహం వద్ద అన్న ప్రసాద దాతలు,మండల ముఖ్య నాయకులు గారె సాయేంద్ర భిక్షపతి కుటుంబ సభ్యులు ఏర్పరచగా లంబోధరుడికి ప్రత్యేక పూజలల్లో అతిథిలుగా పాల్గొని, విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహామూద్, మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ ఖాన్, మండల యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల నాయకులు ఎండీ. రఫి,గుగులోత్ విజయ్ నాయక్,చందు లింగయ్య,ప్రశాంత్, మధు మరియు , స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు, పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమార్చన, అన్న ప్రసాదం పంపిణీ





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8 రోజులుగా భక్తిశ్రద్ధలతో గణపతిని పూజిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, మహా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉదయం మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని గణపతి మండపం వద్ద కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీ పూజను విజయవంతం చేశారు. అనంతరం మహా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 1500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బోరుగొడ్డు సారయ్య, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఏలుగు సాంబేశం, బిజెపి డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్, రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) సభ్యులు మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్ బాధ్యులు, స్థానిక పెద్దలు, భక్తులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన లక్ష్మారెడ్డి

-పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు

-విగ్రహాన్ని ఆవిష్కరించిన పుట్ట మధు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ బొమ్మపూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బండం లక్ష్మారెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విగ్రహం ఆవిష్కరించారు. బండం లక్ష్మారెడ్డి గడిచిన సంవత్సరం క్రితం యాక్సిడెంట్ కు గురై తను ప్రాణాలు విడిచారు. తాను ఈ ప్రాంత వాసులకు చేసిన మేలును ఈ ప్రాంత ప్రజలు తను చేసిన సేవలను కొనియాడుతూ గుర్తు చేసుకున్నారు.మంథని మాజీ జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధు కుటుంబాన్ని ఓదార్చి ప్రజల సహకారంతో ఈ ప్రాంతంలో 9 సంవత్సరాలు దీర్ఘంగా అధికారాలు ఉన్న ఏనాడు తన అధికారాన్ని దుర్వినియోగం కాకుండా అంత ప్రజలకై తపించి అందరి క్షేమం కోరి నిరంతరం వారికై పనిచేసిన గొప్ప వ్యక్తి లక్ష్మారెడ్డి అని తను ఈరోజు మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని గ్రామస్తుల సహకారంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈరోజు బండం లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.లక్ష్మారెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉండి వారి కష్టాలు సైతం పాలుపంచుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వందేళ్ళ ప్రయాణం దిశగా ఆర్ఎస్ఎస్

**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :**
భారతదేశం ఎన్నో సహజ వనరులకు పుట్టినిల్లు. విలక్షణమైన సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామాగా భారత్ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. కర్మభూమి గా,వేద భూమి గా విభిన్నమైన లక్షణాలను కలిగి ఉన్న అఖండ భారతం మనది. భారతదేశానికి స్వతంత్రం సాధించడానికి ఎందరో మహా పురుషులకు జన్మభూమిగా మారిన పరమ పవిత్రమైన నేల. అలాంటి మహా పురుషులలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవర్ ఒకరు.ఈ మహనీయుడు అటు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే స్వాతంత్ర్య సాధించిన అనంతరం భారతదేశాన్ని ఏ విధంగా రక్షించుకోవాలని వినూత్నమైన ఆలోచనలు చేసేవారు. భారతదేశం యొక్క సనాతన ధర్మం,సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడంలో ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని ఒక మేధోపరమైన ఆలోచన నుండి జనించింది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ యస్ యస్). 1925 సెప్టెంబర్ 27న ఆరుగురు సభ్యులతో నాగపూర్ లోని చిన్న మైదానంలో విజయదశమి రోజు సంఘాన్ని స్థాపించారు. దేశ చరిత్రలో భాగమైన ఈ సంస్థ మూలాలు మన తెలుగు నేలలో ఉన్నాయని చాలామందికి తెలియకపోవచ్చు. కేశవ్ బలరాం హెడ్గేవర్ జన్మస్థలం బోధన్ తాలూకలో కందకుర్తి అనే చిన్న గ్రామం. హెడ్గేవర్ వాళ్ళ కుటుంబం తొలినాళ్లలో ఇక్కడే ఉండేవారు. కాలక్రమేణ వీరి కుటుంబం మహారాష్ట్రలోని నాగపూర్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండి భారతదేశం దాని యొక్క సనాతన ధర్మం ,హైందవ సాంప్రదాయాలు గురించి తెలుసుకున్నారు.ఉన్నత విద్య పూర్తయిన తర్వాత 35 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వాళ్ల ఆకృత్యాలను విమర్శిస్తూ వచ్చారు.స్వామి వివేకానంద, అరబిందో లాంటి హిందూ సామాజిక ఆధ్యాత్మిక సంస్కర్తల భావజాలానికి ఆకర్షితులయ్యారు. 1921లో ఒక ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. హిందూ మహాసభలో సభ్యుడిగా చేరి చాలా కాలం పాటు అందులో కొనసాగారు. భారతీయులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి స్వయంగా సేవ చేయగల ఆలోచనలు కలిగిన వాళ్లను ఏకం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ను బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టారు.నాడు ఆరుగురు సభ్యులతో మొదలైన సంస్థ నేడు సుమారు 50 లక్షలకు పైగా స్వయంసేవకుతో వెలుగొందుతుంది.ఈ సందర్భంగా కూడా ఆయన1930 సంవత్సరంలో దాదాపు తొమ్మిది నెలలుగా జైలు జీవితం గడిపారు. ఇప్పటివరకు ఆరుగురు సర్ సంఘ్ చాలక్ లుగా తమ సేవలందించారు.వారిలో 1993 సంవత్సరంలో మధుకర్ దత్తాత్రేయ దేవరవ్ దాదాపు రెండు దశాబ్దాలుగా సర్ సంఘ్ చాలక్ తమ సేవలను కొనసాగించారు. తదనంతరం రాజేంద్ర సింగ్ 2000 సంవత్సరం వరకు ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గా పూర్తి సమయాన్ని కేటాయించారు. ఆ తర్వాత 2000 సంవత్సరం నుండి 2009 వరకు సుదర్శన్ జీ తర్వాత 2009మార్చి21 నుండి మోహన్ భగవత్ సర్ సంఘ్ చాలక్ గా కొనసాగుతున్నారు. 1928 సంవత్సరంలో దాదాపు 99 మంది యువకులు ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులై సంఘంలో చేరడం జరిగింది.అప్పుడు డాక్టర్ జీ ఒక పవిత్రమైన ప్రార్థనను వారికి బోధించడం జరిగింది. అదే ప్రార్థనను నేటికి ఆర్ఎస్ఎస్ అనుసరిస్తూ వస్తుంది. ఆర్ఎస్ఎస్ అంటే గుర్తుకు వచ్చేది తెల్లని చుక్క, నల్లని టోపీ కాకి రంగు నిక్కర్ ,తోలు బెల్టు కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా నిక్కరు స్థానంలో ప్యాంట్ తీసుకురావడం జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా అభివర్ణించిన సంఘ్ మాత్రం రాళ్లను,పూలను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణతో ఒక బలమైన ఆత్మవిశ్వాసంతో అనునిత్యం సేవలో ముందుకు నిలుస్తూ ఉండడం ఈ సంస్థ గొప్పతనం.స్వాతంత్ర ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉండడం చాలా గొప్ప విషయం. భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చిన ఏడాదే కెన్యాలో భారతీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పాటు చేయడం సంఘ్ దార్శనికతకు నిదర్శనం. 1938 సంవత్సరం డిసెంబర్ నాగపూర్ ఆర్ఎస్ఎస్ శిక్ష వర్గాల్లో స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ పాల్గొనడం జరిగింది. ఆ ఏడాది బాంబే ప్రెసిడెన్సీ ప్రభుత్వ ఉద్యోగులు సంఘ్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొన వద్దని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదే సమయంలో డాక్టర్ జీ హైదరాబాద్ లో నిజాం పాలకులకు వ్యతిరేకంగా హిందూ యువక్ పరిషత్ ను స్థాపించి భాగ్యనగర్ విముక్తి సంగ్రామ్ పేరుతో ఉద్యమించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ దేశంలో ఏ మూలన విపత్తు సంభవించిన సహాయం చేయడంలో ఆపద్బాంధవులా ఉంటుంది. వరదలు, భూకంపాలు, దాడులు, అల్లర్లు ఇలా ఎలాంటి ఆపదలు వచ్చిన సమయంలో సేవ చేయడం కోసం అహర్నిశలు పాటుపడుతుంది.దేశంలో జరిగే ఆకృత్యాలను, విపత్కర సంఘటనలను ముందే పసిగట్టి ప్రభుత్వాలకు తమ సలహాలను తెలియజేస్తుంది. దేశ ప్రజల సంక్షేమానికి దేశ రక్షణకై తీసుకోవాల్సిన చర్యల గురించి అవలోకనం చేసి సూచనలు చేస్తుంది. ఆర్ఎస్ఎస్ అనేది ఒక కరడు కట్టిన హిందూ భావజాలం కలిగిన సంస్థగా కొందరు ప్రచారం చేసిన అది భారతదేశ ఖ్యాతిని,ఘన కీర్తిని కాపాడుటలో తన వంతు కృషి చేస్తుంది. బాబ్రీ మసీద్ కూల్చివేత, గాంధీ హత్య ఇలా అనేక వివాదాలకు కేంద్ర బిందువు అని చెప్పిన చాలామందికి ఇది ఒక ఆరాధ్య దైవం. ఆర్ఎస్ఎస్ అనేది సేవా భారతి పేరా దాదాపు రెండు లక్షలకు పైగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుంది.1946 ఆగస్టు 16 కలకత్తాలో రెండు వర్గాల మధ్య ఉచకోత జరిగినప్పుడు ఎంతో సహాయ సహకారాలు అందించింది. 1947 జూన్ 3 దేశవిభజన సమయంలో అల్లర్లు జరిగి పంజాబ్ ,బెంగాల్ సరిహద్దు రాష్ట్రంలో అనేక దాడులు జరిగాయి అప్పుడు 3 వేలకు పైగా సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి సంఘ్ తన ఔదార్యాన్ని చాటుకుంది.1952 సంవత్సరం దేశంలో గో హత్యను నిషేధించాలని దాదాపు కోటి మందికి పైగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాలకు పంపింది. 1954లో పోర్చుగీసులో దాద్రా హవేలీ నగరం విముక్తికై పోరాటాన్ని చేసింది.1955 లో పోర్చుగీసు ఆధీనంలో ఉన్న గోవా విముక్తి కూడా అలుపెరుగని పోరాటానికి నాంది పలికింది.1966 సంవత్సరంలో బీహార్ ప్రాంతంలో కరువుతో తల్లడిల్లుతున్న ప్రాంతాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించింది. 1977 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో పెను తుఫాను సంభవించినప్పుడు తన శక్తిని మించి సహాయ, సహకారాలు చేపట్టింది.2001 గుజరాత్ భూకంపం విపత్తులో కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం ఒక హిందుత్వ సంస్థని ముద్రవేసిన కొందరి అతి మేధావుల మాటను తిప్పికొట్టేలా సంఘ్ అద్వితీయమైన కార్యాచరణలో ముందుంటుంది. భారతీయత, సేవగుణంతో సంఘ్ ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటుంది.భారతీయుడు సాటి భారతీయునికి ఎప్పుడూ పరాయివాడు కాదని నమ్మి అందరిని సంఘటితం చేసి ఒకేతాటి మీదికి తీసుకురావడం కోసం ఆర్ యస్ యస్ అవిరళంగా కృషి చేస్తుంది. దేశంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఉన్న తమ శక్తి సామర్థ్యలమేరా సేవ చేయడంలో వెనకడుగు వేయకా ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధానంగా భావించేది శాఖ. ప్రతిరోజు శాఖలో ఒక వ్యక్తి యొక్క నిర్మాణం కోసం ఉపయోగపడే ప్రతి అంశాన్ని చేరువ చేయడం జరుగుతుంది. ఒక వ్యక్తి పురోగతి సాధించాలంటే మానసికంగానే కాదు భౌతికంగా శారీర ధారుఢ్యం కలిగి ఉండాలనేది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల్లో ఒక భాగం. అందు కోసం వివిధ రకాల వ్యాయామం తప్పనిసరి. దేశభక్తి భావజాలం,జాతీయత అంశాలపై నిరంతరం యువతను జాగృత పరిచే నిస్వార్థమైన సేవకు మారుపేరు ఆర్ఎస్ఎస్. ఆర్ఎస్ఎస్ లోకి అన్ని వర్గాల వారు ఆహ్వానితులే కానీ వారి ఎజెండా మాత్రం దేశభక్తి, సేవ గుణం, క్రమశిక్షణ కలిగి ఉండడం. దేశ పురోగతిలో ఆర్ఎస్ఎస్ ఎన్నో అంశాల్లో జరగని ముద్రవేసి క్రమశిక్షణ అంటే ఆర్ఎస్ఎస్. ఆర్ యస్ యస్ అంటే క్రమశిక్షణ అనే విధంగా ఎంతో మంది మహనీయుల గుర్తింపు పొందింది. ఆర్ఎస్ఎస్ స్థాపించి సుమారు వంద సంవత్సరాలు కావస్తున్నా క్రమంలో ఇంత గొప్పగా ఒక సంస్థ అంతులేని అభిమానాన్ని పొందడం చాలా అరుదుగా చెప్పవచ్చు. ఆర్ఎస్ఎస్ అంటే నేటికీ చాలామందికి తెలియకపోవచ్చు కానీ దాని సేవ మార్గం,దేశభక్తి ,జాతీయత భావజాలం నేటి యువతకు చేరువ చేయడంలో ఆర్ఎస్ఎస్ నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది.



# చెరువుకొమ్ము తండా లో మహా అన్నప్రసాద కార్యక్రమం




**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండా గ్రామం గణపతి యూత్ ఆధ్వర్యంలో బానోతు శ్రీనివాస్, లాలు సహకారంతో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బానోతు రమేష్,తరుణ,బానోతు వీరన్న, జ్యోతి, బానోతు సంతోష్, శ్రీలత, బానోతు, రమ్ చంద్ర, శాంతమ్మ, బానోతు తిరుపతి, అనిత,బానోతు రవి, ఆనిత, బానోతు మోహన్, కవి బానోతు దేవి, కాంతమ్మగ్రామస్తులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా ఆయనకు బంధువులే....

**-కడసారి వీడ్కోలు పలికి రుణం తీర్చుకున్న రాంచంద్రుతండా వాసులు**



**సంగెం,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):**
ఊరంతా ఆయనకు బంధువులే..సంగెం మండలం ఎల్గూర్ స్టేషన్ గ్రామ పరిధిలోని రాంచంద్రు తండాలో చోటు చేసుకుంది.నా అన్నవారు లేకున్నప్పటికి గత 15 సంవత్సరాలుగా గుగులోత్ ఛత్రు నివాసం ఉంటుండు.రాంచంద్రుతండా గ్రామ ప్రజలతో అవినాభావ సంబంధంగా ఊర్లో వారిని వరుసలు పెట్టి అమ్మానాన్న,అన్నా,వదిన,అక్క,బావ,తమ్ముడు,చెల్లి ,అని ప్రేమగా పలకరిస్తూ ఆత్మీయత పొందాడు.ఛత్రుకు ఆస్తిపాస్తులు లేవు.ఎక్కడి నుంచి వచ్చాడో గత 15 సంవత్సరాల నుండి ఇక్కడే జీవనం సాగించాడు.ఒక తప్పు కూడా చేయలేదు.ఆకలైనప్పుడు అమ్మ అని ఇంటి దగ్గర రావడం పైసలు అవసరం ఉంటే అడుక్కోవడం తప్ప ఇతర ఏ అలవాటు లేదు.సాదాసీదా జీవనంతో అందరితో కలిసి మాట్లాడే వారు.అటువంటి మనిషి ఆదివారం రోజున మరణించడం చాలా బాధాకరం.గ్రామ ప్రజలందరూ దహన సంస్కారాలకు రాంచంద్రు తండా వాసులు ముందుకు వచ్చి దాతల నుండి 30,000 రూపాయలు సమకూర్చి అంతక్రియలు జరిపించడం జరిగింది.తండావాసులు ఇలా చేయడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# నిషేధిత గుట్కా పట్టివేత

**- పర్వతగిరి ఎస్ ఐ భోగం ప్రవీణ్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండలకేంద్రంలో అందాద మధ్యాహ్నం 12 గంటలకు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక మగ వ్యక్తి స్కూటీపై అనుమానాస్పదంగా వెళుతూ కనిపించాడు అతన్ని చెక్ చేయగా అతని వద్ద గల సంచిలో ప్రభుత్వ నిషేధిత గుట్కా తంబాకు సంబంధించిన సుమారు రూపాయలు ఎనిమిది వేల విలువ గలవి ప్యాకేట్స్ ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసి పర్వతగిరి గ్రామానికి చెందిన దారం సోమయ్య పై కేసు నమోదు చేశామని పర్వతగిరి ఎస్సై భోగం ప్రవీణ్ తెలిపారు.

## విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన

**గంగారం సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**




గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామానికి చెందిన గుండగాని సతీష్ వృక్ష శాస్త్ర అధ్యాపకుడుగా గత 14 సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మూఢనమ్మకాలపై అవగాహన మరియు మన నిత్య జీవితంలో ఉపయోగపడేమొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం విద్యార్థులకు విద్య బోధనలతో పాటు సమాజంపై అవగాహన కల్పించినందుకుగాను సందర్భాన్ని పురస్కరించుకొని ది సైంటిఫిక్ సెయింట్ స్ఫూర్తి హోమ్ ట్రస్ట్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో గుండగాని సతీష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. మారుమూల గ్రామాల నుండి ఉపాధ్యాయ వృత్తి యందు అవార్డు అందుకున్నందుకుగాను గ్రామస్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గణేష్ మండపం వద్ద ముగ్గుల పోటీలు..

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి):**



గణేష్ మండపం వద్ద వొస్కుల అపర్ణ సుమన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గణేష్ మండపం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిగా గొర్రె స్వప్న మాడుగుల వైష్ణవి, రెండవ బహుమతి వొస్కుల నవ్య బ్లెస్సి, మూడవ బహుమతి మాడుగుల స్వప్న రాధిక, దివ్య, శ్రీవిధ్యలు చీరలు గెలుచుకున్నారు. కాగా పాల్గొన్న మహిళలందరికీ కుంకుమ భరణిలను బహుమతులుగా అందించారు.

## గుడికి చేయూత ఇచ్చిన రిటైర్డ్ డిఈ కి సన్మానం,

**శాయంపేట, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలోని కాకతీయుల కాలంనాటిదైనా శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయానికి పంచాయతీ రాజ్ రిటైర్డ్ డిప్యూటీ ఇంజనీర్ వలపదాసు విజయ్ కుమార్ సౌందర్య దంపతులు చేయూత అందించారు. ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన అతి పురాతన ఆలయమైన శ్రీ మత్స్య గిరి స్వామిని కోరుకున్న మొక్కులు నెరవేర్చాడని సొంత ఊరి గుడికి ఏదైనా చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చారు. ఈ క్రమంలో ఆలయంలోని స్వామి వారి గర్భగుడి కి మండపానికి 60 వేల రూపాయలు ఖర్చు చేసి గ్రానైట్ రాయిని వేయించారు. ఈ మేరకు ఆదివారం పనులు పూర్తి కావడంతో ఆలయంలో గుడి అభివృద్ధికి సహకరించిన విజయ్ కుమార్ ను ఆలయ చైర్మన్ సామల బిక్షపతి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ కే దక్కుతుంది.

**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ జిల్లా కర్రె బిక్షపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా అంబేద్కర్ సెంటర్ లో ఉన్న సాయుధ పోరాట యోధులు, సీపీఐ నాయకులు అమరజీవి కామ్రేడ్ అనుకారీ దామోదర్ స్మారక స్థూపం వద్ద వారి చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్మారక స్థూపం నుండి ముదిరాజ్ భవన్ వరకు ఆట, పాటల, డప్పుల దరువులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కర్రె బిక్షపతి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే కమ్యూనిస్టుల నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచిత మహత్తర పోరాటాలు చేస్తూ 10 లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినా గాని తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. అంతేగానీ పటేల్ సైన్యం చర్యల వల్ల కాదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని, పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని, అదేవిధంగా సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించి జరపాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, నద్దునూరి అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు కొట్టేపాక రవి, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు గుంటి రాజేందర్, ఎండీ అంకుశవాలి, గౌసియా, వల్లాల రమేష్, రొంటాల శ్యామ్, అంబాల గట్టయ్య, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులకు పోలీసు వారి సూచనలు

**-డిజె సౌండ్స్, సౌండ్ బాక్సను ఉపయోగించరాదు**

**వర్ధన్నపేట సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**



వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు పోలీసు వారి నుంచి ముఖ్య గమనిక, గణేష్ ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీలకు మరియు కమిటీ సభ్యులకు , మండల ప్రజలకు తెలియజేయునది . ఏమనగా గణేష్ నిమజ్జనం దృశ్య శోభాయమాన యాత్ర నిర్వహించువారు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి. లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలము. 1 శోభాయమన యాత్రలో డి జె సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకునబడు. 2 శోభాయమాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు కమిటీ సభ్యులు బాధ్యత వహించవలెను. 3 విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెను. 4 శోభాయమన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు. 5 శోభాయ మన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. 6 నిమర్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జనము చేయాలి అని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ మండలంలోని గణేష్ నిమజ్జనం చేసే భక్తులకు మండల ప్రజలకు సూచించారు...

# సోషల్ వెల్ఫేర్ బాలికల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా జెర్రిపోతుల ఉపేందర్

**పాలకుర్తి సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి ):**



మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికలపాఠశాల,కళాశాల పేరెంట్స్ కమిటీని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. చైర్మన్ గా జరిపోతుల ఉపేందర్, వైస్ చైర్మన్ గా పసులాది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి పెల్లి మనోహర్, కోశాధికారిగా తాళ్లపల్లి యాకయ్య, సహాయ కార్యదర్శిగా గాయాల ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా సోమారపు రవితేజ, గాదపాక నాగన్న, సలహాదారులుగా యాకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, పేరెంట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులుకొంగరి నర్సయ్య,ఆడెపురామ్మల్లయ్య,పిల్లలతల్లిదండ్రులుమందహరికృష్ణ,కుమారస్వామి,సమ్మయ్య,గుండె సోమయ్య,మహేందర్,బాబురావు,అంజయ్య, నరేష్, అశోక్, యాకూబ్ పాషా, శంకర్తదితరులు పాల్గొన్నారు.

# ఏ డి ఎం ఎస్ షోరూం ప్రారంభోత్సవం

**- ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ**

**వర్ధన్నపేట సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట దేశంలో రోజురోజుకూ వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్న సందర్భంలో. మారుమూల పల్లెల్లో సైతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుండటం శుభపరిణామమని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ డి ఎం ఎస్ ఎలక్ట్రిక్ వాహనాల షోరూంను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రభుత్వాలు సైతం రాయితీలు కల్పించడం సంతోషకరమని. కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వాలతో పాటు పౌరులుగా మనందరిపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలతో కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు పెట్రోల్ , రిపేర్ ఖర్చులు భారాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. రానున్న రోజులన్నీ ఈవీ లదేనని యువతరం ఎలక్ట్రిక్ వాహనాల వాడకంపై మక్కువ చూపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎ డి ఎం ఎస్ డిస్ట్రిబ్యూటర్స్ అల్లం



ప్రవీణ్ రెడ్డి, ఏ డి ఎమ్మెస్ ప్రతినిధులు గజ్జల రమేష్,నేతావత్ రాజేందర్,భానోత్ వీరన్న,పోశాల శ్రీనివాస్, రాయపురం కుమారస్వామి, పూజారి రఘు, రాజమణి, రవీందర్, కమిషనర్ జోన తదితరులు పాల్గొన్నారు...

-ఎస్సై ప్రమోద్ కుమార్



**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:**

# మీకు తోడుగా మేమున్నాం తండావాసుల ఆర్థిక సహాయం

**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:**
ఆపదలో మేమున్నాం మీకు తోడుగా అని 25 వేల ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయమని సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు.మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన జరుపుల బాలు ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెంకుటిల్లు నేలమట్టమయింది. జరుపుల బాలు కుటుంబ నేపథ్యం రోజు కూలికి వెళ్లి కుటుంబ జీవనం సాగిస్తుండేవారు. ఇల్లు కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని సూర్య నాయక్ తండా ప్రజలు చూసి చలించిపోయారు. వెంటనే అప్రమత్తమైన మాజీ సర్పంచ్ భూక్య రమేష్ దాతల సహాయం కోరాడు. దీనికి వెంటనే స్పందించి గూగులోతు శంకర్ ఐదు వేల ఆర్థిక సహాయం అందించాడు. వీరితో పాటు లింగు నాయక్ తన అసోసియేషన్ తరపున 4000 ఆర్థిక సహాయం, మరియు గ్రామంలో ఉన్న యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా సహాయం అందించారు. ఈ 25 వేల మొత్తాన్ని జర్పుల బాలుకు పెద్దమనుషుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు వసురం, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రెడ్డి నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుమన్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా రవీందర్, తీన్మార్ మల్లన్న మండల అధ్యక్షుడు జై,మాలోతు భాష, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





**ఆత్మకూరు, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :**

# జనగామ గుండ్లగడ్డ కృష్ణ భావి వద్ద మహా అన్న ప్రసాదం కార్యక్రమం..

**జనగామ జిల్లా సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):-**
జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ కృష్ణబావి వద్ద అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి గణేష్ నవరాత్రులను గత 38 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తునారు.ఇట్టి అన్నదాన కార్యక్రమం గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అన్నప్రసాదం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పళ్ళ రాజేశ్వర్ రెడ్డి విచ్చేశారు సహకరించిన దాతలు అన్నప్రసాదం మైలవరం శ్రీధర్ రెడ్డి, ఉప్పుగళ్ళ రవీందర్,గట్టు దామోదర్,బడవరం రాజేష్, ఎర్రమల అభినాష్, బెలిదే శ్రీధర్, కొత్తపల్లి సత్తయ్య,పాము నరసయ్య, గణేష్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దుబాయ్ శ్రీనివాస్, గుజనేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్,గోగికర్ శివాజీ, కోయల్ కార్ శేషు, బొల్లం కార్తీక్, నార్ల సాయి, సిరివెల్లి అనిల్, బొల్లం నరేష్, కట్కూరి మహేష్,తదితరులు పాల్గొన్నారు



# మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి.
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పరకాల లోని మమతా నగర్ కాలనీలో రాందేవ్ ఎంటర్ప్రైజెస్, ఓం గ్లాస్ మార్ట్,లక్ష్మీ బ్యాంగిల్స్ స్టోర్స్ పరకాల మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో మమతా నగర్ గణేష్ ఉత్సవ కమిటీ పర్యవేక్షణలో మహా అన్నప్రసాద కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పదో వార్డ్ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, మమతా నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఆకుల కుమారస్వామి, కాలనీ అధ్యక్షులు వెంకన్న, శ్యామ్, కార్యదర్శి సతీష్, యూత్ అధ్యక్షులు మామిడి హరీష్, శ్రవణ్ కమిటీ సభ్యులు కాలనీ వాసులు మహిళలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వాహకులు మార్వాడి సమాజ్ వారు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. మమతా నగర్ కాలనీలో గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాందేవ్ ఎంటర్ప్రైజెస్ మార్వాడి సమాజ్ వారికి కాలనీవాసులు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐటియు అధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి ఘనంగా నివాళులు



గార్ల, సెప్టెంబరు15(ప్రజా జ్యోతి) :
సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి స్దానిక మంగపతిరావు భవనంలో ఆదివారం ఘనంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏచూరి మరణం బడుగు, బలహీన,అణగారిన వర్గాలకు ముఖ్యంగా కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు.ఏచూరి ఆశయసాధనకొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.నాగేశ్వరరావు,ప్రవీణ్, కోటయ్య,రాంబాబు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ను మర్యాదపూర్వం కలిసిన ఎమ్మార్పీఎస్.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి.
మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలకమైన నేతగా మాదిగ ఉప కులాలకు అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవలు అందించి ఉత్తమమైన, సమర్థవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకొని పరకాల మున్సిపల్ చైర్మన్ గా గెలిచి ప్రజలకు సేవలు అందిస్తూన్న సోదా రామకృష్ణను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పోరాటం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా విజయం సాధించిన సందర్భంగా సోదా రామకృష్ణకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అలాగే ఈ పోరాటంలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవడంతో పాటు వరంగల్ జిల్లా కేంద్రంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు పెద్ద దిక్కుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఏ పదవిలో ఉన్న, ఏ హెూదాలో ఉన్న పే బ్యాక్ టు సొసైటీ అనే బాధ్యతను వందకు వంద శాతం అమలు చేసే వ్యక్తి మంద కృష్ణ మాదిగ పట్ల అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి, మాకు మొదటి నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహించిన వ్యక్తి సోదా రామకృష్ణను గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. భవిష్యత్తులోనూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే



ఉద్యమాలకు తోడుగా నిలబడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ , అధికార ప్రతినిధి బుర్రి సతీశ్ మాదిగ, ఎం.ఎస్ ఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ , ఎం.ఎస్ ఎఫ్ కే యు అద్యక్షులు శ్రీనాథ్ మాదిగ, ఉపాధ్యక్షులు అరిస్టాటిల్ తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన దేవస్థాన మాజీ చైర్మన్ మూల వెంకటేశ్వర్లు

పాలకుర్తి సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)
మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి, శ్రీ సోమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ మూల వెంకటేశ్వర్లు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో మాజీ వార్డు సభ్యులు మూల రమాదేవి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. మూల వెంకటేశ్వర్లు సర్ధార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గా సేవా కార్యక్రమాలు చేస్తూన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు , పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరారని తెలిపారు.వారితో రైతు సంఘం సమన్వయ కమిటీ కన్వీనర్ గూడ యాదగిరి గౌడ్ లక్ష్మీనారాయణ పురం,ఆర్ఎంపీ డాక్టర్ పాము ఆంజనేయులు,వెలమ సంఘం యూత్ నాయకులు అనుముల రాంబాబు,గౌడ సంఘం నాయకులు కమ్మగాని సురేష్ గౌడ్,కమ్మగాని చుక్క వెంకన్న కమ్మగాని యాకయ్య గౌడ్,బీసు సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మొగుళ్ళ



కూమార్ పెనుగొండ రమేష్, కమ్మగాని యాకయ్య అనుముల అంజి రావు,బండి కొండయ్య గౌడ్,బొమ్మిశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ గణనాథుని కి ప్రత్యేక పూజలు

-అంబా పుత్రుడికి అన్నదాన సేవ పార్వతీపుతుడికి పల్లకి సేవ

-మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

డోర్నకల్ సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి)
డోర్నకల్ మండలంలోనీ ఉయ్యాలవాడ గ్రామంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రులను గత 11 సంవత్సరాలుగా ఘనంగా కొత్త బజార్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామంలోఎలాంటి భాదలు లేకుండా పాడి పంటలతో గ్రామం చల్లగా ఉండాలని గణపతిని పూజించి అనంతరం ఉయ్యాలవాడ కొత్త బజార్ యూత్ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెదనాపురం ఉయ్యాలవాడ సీతారామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నున్న కృష్ణయ్య 5000 రూపాయలు కొత్త బజారు వినాయక కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గణేష్ నవరాత్రోత్సవాలు ప్రజల్లో భక్తిబావనను పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ భక్తి బావనను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముగల కన్నయ్య, దాసరి వంశీ, మూగల నరేష్,డి రామారావు, దాచిపల్లి ప్రశాంత్, గుంటి రాంబాబు, దాచిపల్లి మధు, మారబోయిన పవన్,



కాంసాని సురేష్, కంసాని గిడ్డయ్య,గుంటి నాగేశ్వరావు, దాచిపల్లి మల్లి, తదితరులు పాల్గొన్నారు

# మేకలగట్టు గణనాథుని కి ప్రత్యేక పూజలు

**-మహా అన్న ప్రసాద కార్యక్రమం.**

**రఘునాథపల్లి సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి)**

రఘునాథపల్లి మండలంలోనీ మేకలగట్టులో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రులను గత 38 సంవత్సరాలుగా ఘనంగా గణేశ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామంలోఎలాంటి భాదలు లేకుండా పాడి పంటలతో గ్రామం చల్లగా ఉండాలని గణపతిని పూజించి అనంతరం పగడిపల్లి కళ్యాణి సత్యనారాయణ దంపతులుఅన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘునాథపల్లి మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మాజి సర్పంచ్ సంధ్యారాణి కిరణ్ గౌడ్ ,ఎంపీటీసీ బిక్షపతి నాయక్ ,వినాయక ఉత్సవ కమిటీ



సభ్యులు గడ్డమిది శేఖర్ గౌడ్, చేవ్వా ఎల్లయ్యు, కనకరాజు ,భరత్ కరుణాకర్ గౌడ్ ,విజయ్ కుమార్ , రాజశేఖర్ , రాకేష్ , సతీష్ , వినయ్ , గ్రామ ప్రజలు తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 15 క్వింటాళ్ల పిడిఎఫ్ పట్టివేత, వ్యక్తిపై కేసు నమోదు

**దేవరుప్పుల సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):-**

అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన దేవరుప్పులలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దమడూరు గ్రామానికి చెందిన చెరుకు నరసింహులు అనే వ్యక్తి అక్రమంగా బియ్యాన్ని నిల్వ చేశారు. పోలీసులు దాడులు నిర్వహించి వాటిని స్వాదీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేశారు. ఇంకా ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**పర్వతగిరి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. ఆదివారం రోజు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతి గృహాన్నీ, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలలో వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ తాళాలను తీసి విద్యార్థులు పెట్టెలో వేసిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్ తరగతి గదులను పరిసరాలను, వంట గదిని కలెక్టర్ పరిశీలించి, వార్డెన్‌ల, సిబ్బంది వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో ఉన్న సరకులను, స్టాక్ రేజిస్టర్లను పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ భోజనం నాణ్యత ప్రమా ణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యల ను పరిష్కరించేందు మొదటి ప్రాధాన్యతన ఇసస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి, వార్డెన్లు, వివిధ హాస్టల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన...

**- తాత్కాలిక మరమ్మతులు చేసిన అధికారులు**
**- కృతజ్ఞతలు తెలిపిన లాలుతండ గ్రామస్థులు**

**ఇనుగుర్తి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారి వర్షానికి లాలుతండ మీదుగా అన్నారం వెళ్ళె రోడ్డు మార్గంలోని గుంటి చెరువు సమీపంలో గల బ్రిడ్జి వరదకు కుంగి పోవడంతో స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జిని పరిశీలించి సంబందిత అధికారులను చరవాణి ద్వారా బ్రిడ్జి నిర్మాణం చెపట్టాలని ఆదేశించిన కదలిక రాకపోవడంతో “కొత్త బ్రిడ్జి దేవుడేరుగు మరమత్తులు చెపియ్యండి”అంటూ ప్రజా జ్యోతి దినపత్రిక ప్రచురించడంతో స్పందించిన ఎమ్మెల్యే తాత్కాలికంగా మొరం పోయించి మరమ్మతు



చేపియడంతో లాలుతండ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతూ తిరిగి వర్షం వస్తే మొరం కొట్టుకుపోతుందని నూతన బ్రిడ్జి నిర్మించి శాశ్వతంగా పరిష్కారించాలని కొరుతున్నారు

# ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడిని పరామర్శించిన డా. ఖాళీ ప్రసాద్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి.**



ఓబిసి మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాస్ తండ్రి బాణాల రాజయ్య అనారోగ్యంతో మరణించగా వారికీ నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపి ఆర్థిక సహాయం చేసిన పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు డా.పగడాల ఖాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ గోనెల కోటేశ్వర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోతే మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మామిడాల బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి బండి యాదగిరి, ఆకునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతికి పూజలు చేసిన సినీనటులు జబర్దస్త్ ఫేం వెంకీ మంకీ



**పాలకుర్తి సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రం లోని గుడివాడ చౌరస్తాలో గణపతికి పూజలు నిర్వహించిన సినీ నటులు, జబర్దస్త్ ఫెం వెంకీ మంకి పాల్గొన్నారు.అనంతరం వెంకీ మాట్లాడుతూ తన డైరెక్షన్ లో కొత్త సినిమా షూటింగ్ ఉందని, ఈ ప్రాంతంలో నా మిత్రుడు మేడారపు సుధాకర్ పిలుపు మేరకు సోమేశ్వర దేవాలయం, వల్మీడీ ఇతర లొకేషన్స్ చూస్తున్నాని అన్నారు, ఇక్కడ చక్కటి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని షూటింగ్ కు అనువైన ప్రాంతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడారపు సుధాకర్, తాళ్లపల్లి నరేష్, గంగు రఘు శర్మ, కామారపు సునీల్, రామకృష్ణ, మహేందర్, చిలుకమారి సోమేశ్వర్, భాస్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున యువసేన సంఘం ఆధ్వర్యంలో అన్నదానము.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:**

స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం, మొరిపిరాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా, గణనాధుని వద్ద అన్న ప్రసాదం ఏర్పటు చేయగా విగ్నేశ్వరుడి ప్రత్యేక పూజలల్లో అతిథిలుగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంల బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల రాములు, స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు,పాల్గొన్నారు